

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్ : కార్యకర్తలతో కలిసి నృత్యం చేస్తున్న అభ్యర్థి కోవలక్ష్మి, బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వరరావు



కెరమెరి: కారు గుర్తుకు ఓటేయాలని వ్యాపారికి అవగాహన కల్పిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా



ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి

- **ఆసిఫాబాద్ అభ్యర్థి కోవ లక్ష్మి**
- **గోలేటి, రెబ్బెనలో విస్తృత ప్రచారం**
- **బీఆర్ఎస్ పలువురి చేరిక**
- **ముగిసిన ఎన్నికల ప్రచారం**

రెబ్బెన, నవంబర్ 28: బీఆర్ఎస్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి స్పష్టం చేశారు. మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ గోలేటి, రెబ్బెన, ఇందిరానగర్, కైర్గాం గ్రామ పంచాయతీల్లో సోమవారం రాత్రి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో భారీ ర్యాలీలు, రోడ్ షో నిర్వహించగా అడుగడుగునా జనం బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీఆర్ఎస్ సర్కారు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. ప్రతి గ్రామంలో డ్రైనేజీలు, సీసీ రోడ్డులు, వీధి దీపాలు, తాగునీరు అందించి సమస్యలు లేని గ్రామాల ఏర్పాటుకు సర్కారు అనేక చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల కోసం కేసీఆర్ అనేక హక్కులు కల్పించారని వారందరూ కేసీఆర్ వెంట ఉండలన్నారు. ప్రతి ఒక్కరు బీఆర్ఎస్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకురాలు మర్సుకోల సరస్వతి, మాజీ ఏఎంసీ చైర్‌పర్సన్ పర్లపల్లి వనజ, మాజీ ఏఎంసీ వైస్ చైర్‌పర్సన్ కుందారపు శంకరమ్మ, సర్పంచ్‌లు పోటు సుమలత, బోమ్మినేని అహల్యాదేవి, ఉపసర్పంచ్‌లు మడ్డి శ్రీనివాసగౌడ్, దెవానంద్, పార్టీ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, జడ్పీటీసీ వేముర్ల సంతోశ్, సింగిల్ విండో చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, వైస్ చైర్మన్ రంగు మహేశ్‌గౌడ్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు చెన్న సోమశేఖర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు, కేంద్రకమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సంగెం ప్రకాశ్‌రావు, మాజీ జడ్పీటీసీలు ప్రకాశ్‌రావు, అజ్మీర బాబురావు, మహిళా మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ పలువురు ఉన్నారు.

- **బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి..**

తిర్యాణి,నవంబర్ 28: బీఆర్ఎస్‌తోనే ఏజెన్సీ అభివృద్ధి సాధ్యమని, ప్రజలు ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలని ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మండ్ల జగదీశ్ అన్నారు. మంగళవారం మండలంలోని ఆయా గ్రామాల్లో జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రభుత్వ పథకాలు,మ్యానిఫెస్టోను వివరిస్తూ మంగళవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆసిఫాబాద్ అభ్యర్థి కోవ లక్ష్మి సీఎం కేసీఆర్ సహకారంతో నిధులు తెచ్చి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పను లు చేపట్టిందన్నారు. ఈ అభివృద్ధి మరింత కొనసాగాలంటే 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఆమెను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. అనంతరం ఆయా గ్రామాలకు చెందిన సుమారు 248 మంది బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పిఆహ్వానించారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు కుర్సెంగ బాదిరావు, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు బొమ్మగోని శంకర్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ తాళ్ల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ముత్యం రాజయ్య, కాసం రాజయ్య, హన్మండ్ల శంకరయ్య, కిలిశెట్టి శంకరయ్య, యువనాయకులు సంగెం రఘు,అట్టెం సుమన్,కల్యాణపు నరేశ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

- **కెరమెరి మండలంలో..**

కెరమెరి, నవంబర్ 28 : బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలో వస్తేనే ప్రజా సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని ఎంపీపీ పెందోర్ మోతీరాం, జడ్పీటీసీ సెడ్మాకి దుర్పతాబాయి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దుకాణ యజమానులు, కూరగాయల వ్యాపారుల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టోను ప్రజలతో పాటు వ్యాపారస్తులకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి కోవలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వేర్వేరు చోట్ల జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకకర్తలు పాల్గొన్నారు.

- **గుండి, రాజుర గ్రామాల్లో విస్తృత ప్రచారం**

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, నవంబర్ 28: బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి అన్నారు. మంగళవారం ప్రచారంలో భాగంగా మండలంలోని గుండి,రాజుర గ్రామాల్లో అరిగెల నాగేశ్వరరావుతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే గుండి వంతెన నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఏఎంసీ చైర్మన్ గాదవేణి మల్లేశ్, మహిళా నాయకురాలు సుభద్ర,బీఆర్ఎస్ మండల జనరల్ సెక్రటరీ సాలం, నాయకులు ఇర్దండి వినోద్, పిప్రె రాజన్న, గోపాల్, మోహన్, సాంబయ్య, అశోక్,లొనారె జయరాం, పాండు,వసంత్, దుడిసే ప్రకాశ్, కురట్కర్ గుణవంత్‌రావు, యువకులు మహిళలు ఉన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మండ్ల జగదీశ్



ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్ : ప్రచారంలో వృద్ధురాలితో మాట్లాడుతున్న అభ్యర్థి కోవ లక్ష్మి



రెబ్బెన: గోలేటిలో నిర్వహించిన రోడ్‌షోలో మాట్లాడుతున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి

## ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

### కరెంట్ కష్టాలు తీరాయి..



ఆసిఫాబాద్ టౌన్, నవంబర్ 28: కేసీఆర్ సారు రైతుల మేలు కోరి 24 గంటల కరెంటు ఇస్తున్నడు. దీంతో పొలానికి సరిపడా నీళ్లు పెట్టుకుంటున్నాం. మూడు పంటలు మంచిగ పండిస్తున్నం. 24గంటల కరెంట్‌తో రాత్రిపూట చేను కాడికి పోవల్సిన పనిలేదు. పగటి పూటనే పంటలకు నీరు పెట్టుకుంటన్నం. కరెంట్‌తో ఎలాంటి రందీ లేదు. రైతులమంతా చాలా సంతోషంగా ఉన్నాం. మళ్ల కాంగ్రెస్ నాయకులు రైతుల మీద రాజకీయం చేసి పబ్బం గడుపుకోవాలని చుస్తున్నారు. రైతులకు ఎపుసానికి మూడు గంటల కరెంట్ చాలు. 10 హెచ్‌పీ మోటరు పెట్టుకోవాలె.. దిక్కుమాలిన మాటలు మాట్లాడుతున్నారు. వాళ్ల పాలనలో రైతులు కరెంట్, నీళ్ల కోసం నరకం చూసినం. రైతుల కన్నీరు చూడాలని దగకోరు కాంగ్రెస్ కేవలం 3 గంటల కరెంటు ఇస్తాం అంటుంది. వాళ్లా మాటలు నమ్మేది లేదు వారికి మద్దతు ఇచ్చేది లేదు. మా సంక్షేమం కోరే బీఆర్ఎస్ ప్రభుత్వానికే మా మద్దతు మేమంతా కారుకే ఓటెస్తం. **- సెడ్మకి గణపతి**

### ధరణితో దళారీ వ్యవస్థ ఖతం..



సిర్పూర్(యు)నవంబర్ 28 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్‌ను అమలు చేయడంతో దళారీల వ్యవస్థ పూర్తిగా పోయింది. కాంగ్రెసోళ్లు మళ్లీ దళారీ వ్యవస్థనే ప్రోత్సహించే విధంగా అప్పటి రెవెన్యూ విధానం తీసుకువస్తామని చెప్పడం సరికాదు. గతంలో రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగి చాలా ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ధరణితో ఆన్‌లైన్ విధానంతో స్లాట్ బుక్ చేసుకున్న ఒక్క రోజులోనే రిజిస్ట్రేషన్, మ్యూటివేషన్ జరుగుతుంది.దీంతో రైతులకు చాలా లాభం చేకూరింది. ధరణి ఉండాలి. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలి.

**- మెస్రం అంబారావ్ ,ఖాతిగూడ**

### మా సమస్యలు తీరినయి..



ధరణితో మా భూముల సమస్యలు తీరిపోయినయ్. ధరణి కంటే ముందు పహాణిలు తీసుకోవలంటే రెవెన్యూ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా పని కాకపోతుండే. బ్యాంకుల నుంచి రుణం తీసుకోవాలన్నా చాలా ఇబ్బందులు అయ్యే వి. ఇప్పుడు మన బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల బాధను అర్థం చేసుకొని ధరణి తేవడంతో మా భూముల సమస్యలు పరిష్కారం అయినయి. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆన్‌లైన్‌లోనే పహాణీలు తీసుకుంటున్నం. బ్యాంకు రుణాలు, రైతు బంధు డబ్బులు కూడా బ్యాంకు యాజమానులు ఎలాంటి పైరవీ లేకుండా రుణాలు ఇస్తున్నారు. ఇంత మంచిగ రైతు కోసం పని చేస్తున్న ప్రభుత్వాన్ని కాదని కాంగ్రెస్‌కు ఓటు వేయం. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వానికే ఓటు వేసి కేసీఆర్‌ను సీఎం చేస్తం.

**- ఆత్రం బల్వంత్‌రావ్, సిర్పూర్(యు)**

### కాంగ్రెస్ కు ఓటేస్తే మాభూములు దళారులకే



కేసీఆర్ ప్రభుత్వం ధరణి పోర్టల్ తెచ్చి చాలా మంచి పనిచేసింది. ధరణి ఉండడం వల్ల మా భూములు కౌలు కు ఇచ్చిన ఎలాం టి భయం లేదు. ఇదే కాకుండా పహాణీలు కా వాల్సి ఉంటే రెవెన్యూ కార్యాలయాల చు ట్టూ తిరగాల్సిన అవసరం లేదు. ఒక్క నిమిషంలో ఆన్‌లైన్‌లో పహాణి తీసుకునే అవకాశాన్ని కేసీఆర్ ప్రభుత్వం కలిపిస్తే కాంగెసోళ్లు ధరణిని తీసేయాలి అంటుండ్రు. రైతులకు ఇబ్బంది పెట్టే వారి ఆలోచన సరికాదు. కాంగ్రెసోళ్ల మాటలు నమ్మి వారికి ఓటేస్తే మా భూ ములు దళారీలకే. రైతుల బాధను అర్థం చేసుకున్న కేసీఆర్ ప్రభుత్వమే మళ్లీ రావాలి.

**- గేడం నాగోరావ్, బజర్‌గూడ**

### కౌలు ఇచ్చేందుకు ఏ ఇబ్బంది లేదు



సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్‌ను పెట్టడంతో భూములను ఎన్నేండ్లు కౌలుకిచ్చినా పట్టేదారు భూములకు ఎలాంటి బాధ లేదు. గతంలో భూములు సాగు చేయలేని పరిస్థితుల్లో కౌలకు ఇస్తే రైతులే వారి పేరిట పట్టా మార్పిడి చేసుకునేవారు. అప్పట్లో అలాంటి చట్టం ఉండేది. కానీ ఇప్పుడు ధరణిలో కాస్తుల కాలం,అనుభవదారు కాలం లాంటి పట్టేదార్లకు ఇబ్బందులు కలిగించే అవకాశాలు లేకుండా కేవలం పట్టేదారుకే సర్వహక్కులుండేలా రికార్డులు పొందపర్చారు. ఇప్పుడు రైతులు భూములను కౌలుకు ఇచ్చేందుకు ఎవరు వెనుకాడడం లేదు. ఎలా ంటి ఇబ్బందులు లేకుండా ఆన్‌లైన్‌లోనే పహాణీలు తీసుకుంటున్నం.మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలి. **- ఆత్రం నెహ్రూ పటేల్, దేవుగూడ.**